# ఆదికాండము 43 వ అధ్యాయము

## ఎట్టకేలకు  తీసుకొని పోవుటకు అనుమతించిన యాకోబు

ఆ దేశమందు కరవు భారముగా ఉండెను గనుక 2 వారు ఐగుప్తునుండి తెచ్చిన ధాన్యము తినివేసిన తరువాత వారి తండ్రి- మీరు మరల వెళ్లి మనకొరకు కొంచెము ఆహారము కొనుడని వారితో అనగా 3 యూదా అతని చూచి- ఆ మనుష్యుడు మీ తమ్ముడు మీతో ఉంటేనేగాని మీరు నా ముఖము చూడకూడదని మాతో గట్టిగా చెప్పెను. 4 కాబట్టినీవు మా తమ్ముని మాతోకూడ పంపిన యెడల మేము వెళ్లి నీకొరకు ఆహారము కొందుము. 5 నీవు వానిని పంపనొల్లనియెడల మేము వెళ్లము; ఆ మనుష్యుడు- మీ తమ్ముడు మీతో లేనియెడల మీరు నా ముఖము చూడకూడదని మాతో చెప్పెననెను. 6 అందుకు ఇశ్రాయేలు-మీకు ఇంకొక సహోదరుడు కలడని మీరు ఆ మనుష్యునితో చెప్పి నాకు ఇంత శ్రమ కలుగజేయనేల అనగా 7 వారు- ఆ మనుష్యుడు-మీ తండ్రి యింక సజీవుడై యున్నాడా? మీకు సహోదరుడు ఉన్నాడా అని మమ్మును గూర్చియు మా బంధువులను గూర్చియు ఖండితముగా అడిగినప్పుడు మేము ఆ ప్రశ్నలకు తగినట్టు అతనికి వాస్తవము తెలియజెప్పితిమి- మీ సహోదరుని తీసికొని రండని అతడు చెప్పునని మాకెట్లు తెలియుననిరి. 8 యూదా తన తండ్రియైన ఇశ్రాయేలును చూచి - ఆచిన్నవానిని నాతోకూడ పంపుము, మేము లేచి వెళ్లుదము, అప్పుడు మేమే కాదు నీవును మా పిల్లలును చావక బ్రదుకుదుము; 9 నేను అతనిగూర్చి పూటపడుదును, నీవు అతనిగూర్చి నన్ను అడుగవలెను; నేను అతని తిరిగి నీయొద్దకు తీసికొనివచ్చి నీయెదుట నిలువబెట్టనియెడల ఆ నింద నా మీద ఎల్లప్పుడును ఉండును10 మాకు తడవుకాక పోయిన యెడల ఈపాటికి రెండవమారు తిరిగివచ్చి యుందుమని చెప్పగా 11 వారి తండ్రియైన ఇశ్రాయేలువారితో- అట్లయిన మీరీలాగున చేయుడి;ఈ దేశమందు ప్రసిద్ధములైనవి, అనగా కొంచెము మస్తకి కొంచెము తేనె సుగంధ ద్రవ్యములు బోళము పిస్తాచకాయలు బాదము కాయలు మీ గోనెలలో వేసికొని ఆ మనుష్యునికి కానుకగా తీసికొని పోవుడి. 12 రెట్టింపు రూకలు మీరు తీసికొనుడి, మీ గోనెల మూతిలో ఉంచబడి తిరిగివచ్చిన రూకలు కూడ చేత పట్టుకొని పోయి మరల ఇచ్చివేయుడి; ఒకవేళ అది పొరబాటై యుండును; 13 మీ తమ్ముని తీసికొని లేచి ఆ మనుష్యుని యొద్దకు తిరిగి వెళ్లుడి 14 ఆ మనుష్యుడు మీ యితర సహోదరుని బెన్యామీనును మీ కప్పగించునట్లు సర్వశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించునుగాక.నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడనగుదునని వారితో చెప్పెను.

**Chapter 43 :*Jacob is persuaded to send Benjamin into Egypt.*** 43:1 And the famine *was* sore in the land. 43:2 And it came to pass, when they had eaten up the corn which they had brought out of Egypt, their father said unto them, Go again, buy us a little food. 43:3 And Judah spake unto him, saying, The man did solemnly protest unto us, saying, Ye shall not see my face, except your brother *be* with you. 43:4 If thou wilt send our brother with us, we will go down and buy thee food: 43:5 But if thou wilt not send *him,* we will not go down: for the man said unto us, Ye shall not see my face, except your brother *be* with you. 43:6 And Israel said, Wherefore dealt ye so ill with me, as to tell the man whether ye had yet a brother? 43:7 And they said, The man asked us straitly of our state, and of our kindred, saying, *Is* your father yet alive? have ye *another* brother? and we told him according to the tenor of these words: could we certainly know that he would say, Bring your brother down? 43:8 And Judah said unto Israel his father, Send the lad with me, and we will arise and go; that we may live, and not die, both we, and thou, *and* also our little ones. 43:9 I will be surety for him; of my hand shalt thou require him: if I bring him not unto thee, and set him before thee, then let me bear the blame for ever: 43:10 For except we had lingered, surely now we had returned this second time. 43:11 And their father Israel said unto them, If *it must be* so now, do this; take of the best fruits in the land in your vessels, and carry down the man a present, a little balm, and a little honey, spices, and myrrh, nuts, and almonds: 43:12 And take double money in your hand; and the money that was brought again in the mouth of your sacks, carry *it* again in your hand; peradventure it *was* an oversight: 43:13 Take also your brother, and arise, go again unto the man: 43:14 And God Almighty give you mercy before the man, that he may send away your other brother, and Benjamin. If I be bereaved *of my children,* I am bereaved.

## సాదరముగా ఆదరించిన యోసేపు - భయభ్రాంతులైన అన్నలు

15 ఆ మనుష్యులు ఆ కానుకను తీసికొని, చేతులలో రెట్టింపు రూకలను తమవెంట బెన్యామీనును తీసికొని లేచి ఐగుప్తునకు వెళ్లి యోసేపు యెదుట నిలిచిరి. 16 యోసేపు వారితోనున్న బెన్యామీనును చూచి తన గృహనిర్వాహకునితో- ఈ మనుష్యులను ఇంటికి తీసికొనిపోయి ఒకవేటను కోసి వంట సిద్ధము చేయించుము; మధ్యాహ్నమందు ఈ మనుష్యులు నాతో భోజనము చేయుదురని చెప్పెను. 17 యోసేపు చెప్పినట్లు అతడు చేసి ఆ మనుష్యులను యోసేపు ఇంటికి తీసికొనిపోయెను. 18 ఆ మనుష్యులు యోసేపు ఇంటికి రప్పింపబడినందున వారు భయపడి- మొదట మన గోనెలలో తిరిగి పెట్టబడిన రూకల నిమిత్తముఅతడు మనమీదికి అకస్మాత్తుగా వచ్చి

మీదపడి మనలను దాసులుగా చెరపట్టి మన గాడిదలనుతీసికొనుటకులోపలికి తెప్పించెననుకొనిరి. 19వారు యోసేపు గృహనిర్వాహకుని
యొద్దకు వచ్చి యింటి ద్వారమున అతనితో మాటలాడి 20-అయ్యా ఒక మనవి; మొదట మేము ఆహారము కొనుటకే వచ్చితిమి.
21 అయితే మేము దిగిన చోటికి వచ్చి మా గోనెలను విప్పినప్పుడు, ఇదిగో మా రూకల తూనికెకు సరిగా ఎవరిరూకలు వారి
గోనెమూతిలో నుండెను. అవి చేతపట్టుకొని వచ్చితిమి. 22 ఆహారము కొనుటకు మరి రూకలను తీసికొని వచ్చితిమి; మా రూకలను
మా గోనెలలో నెవరు వేసిరో మాకు తెలియదని చెప్పిరి. 23 అందుకతడు-మీకు క్షేమమగును గాక భయపడకుడి; మీ పితరుల
దేవుడైన మీ దేవుడు మీకు మీ గోనెలలో ధనమిచ్చెను. మీ రూకలు నాకు ముట్టినవని చెప్పి షిమ్యోనును వారియొద్దకు తీసికొని
వచ్చెను. 24 ఆ మనుష్యుడు వారిని యోసేపు ఇంటికి తీసికొని వచ్చి వారికి నీళ్లియ్యగా వారు కాళ్లు కడుగుకొనిరి. 25 మరియు అతడు
వారి గాడిదలకు మేత వేయించెను. అక్కడ తాము భోజనము చేయవలెనని వినిరి గనుక మధ్యాహ్నమందు యోసేపు వచ్చువేళకు తమ
కానుకను సిద్ధము చేసిరి.

***Joseph's reception of his brethren, their fears.*** 43:15 And the men took that present, and they took double
money in their hand, and Benjamin; and rose up, and went down to Egypt, and stood before Joseph. 43:16 And when Joseph saw
Benjamin with them, he said to the ruler of his house, Bring *these* men home, and slay, and make ready; for *these* men shall dine
with me at noon. 43:17 And the man did as Joseph bade; and the man brought the men into Joseph's house. 43:18 And the men
were afraid, because they were brought into Joseph's house; and they said, Because of the money that was returned in our sacks
at the first time are we brought in; that he may seek occasion against us, and fall upon us, and take us for bondmen, and our asses.
43:19 And they came near to the steward of Joseph's house, and they communed with him at the door of the house, 43:20 And
said, O sir, we came indeed down at the first time to buy food: 43:21 And it came to pass, when we came to the inn, that we
opened our sacks, and, behold, *every* man's money *was* in the mouth of his sack, our money in full weight: and we have brought
it again in our hand. 43:22 And other money have we brought down in our hands to buy food: we cannot tell who put our money
in our sacks. 43:23 And he said, Peace *be* to you, fear not: your God, and the God of your father, hath given you treasure in your
sacks: I had your money. And he brought Simeon out unto them. 43:24 And the man brought the men into Joseph's house, and
gave *them* water, and they washed their feet; and he gave their asses provender. 43:25 And they made ready the present against
Joseph came at noon: for they heard that they should eat bread there.

## సహోదరులందరికి యోసేపు యిచ్చిన విందు

26 యోసేపు ఇంటికి వచ్చినప్పుడు వారు తమ చేతులలోనున్న కానుకను ఇంటిలోనికి తెచ్చి అతనికిచ్చి,అతనికి నేలను
సాగిలపడిరి. 27 అప్పుడు -మీరు చెప్పిన ముసలివాడైన మీ తండ్రి క్షేమముగా ఉన్నాడా? అతడు ఇంక బ్రదికియున్నాడా? అని వారి
క్షేమసమాచారము అడిగినందుకు వారు 28- నీ దాసుడైన మా తండ్రి యింక బ్రదికి యున్నాడు క్షేమముగా నున్నాడని చెప్పి వంగి
సాగిలపడిరి. 29 అప్పుడతడు కన్నులెత్తి తన తల్లి కుమారుడును తన తమ్ముడైన బెన్యామీనును చూచి-మీరు నాతో చెప్పిన మీ
తమ్ముడు ఇతడేనా? అని అడిగి-నా కుమారుడా, దేవుడు నిన్ను కరుణించును గాక అనెను. 30 అప్పుడు తన తమ్మునిమీద యోసేపునకు
ప్రేమ పొర్లుకొని వచ్చెను గనుక అతడు త్వరపడి యేడ్చుటకు చోటు వెదకి లోపలి గదిలోనికి వెళ్లి అక్కడ ఏడ్చెను. 31 అప్పుడు అతడు
ముఖము కడుగుకొని వెలుపలికి వచ్చి తన్నుతాను అణచుకొని, భోజనము వడ్డించుడని చెప్పెను. 32 అతనికిని వారికిని అతనితో
భోజనము చేయుచున్న ఐగుప్తీయులకును వేరువేరుగా వడ్డించిరి. ఐగుప్తీయులు హెబ్రీయులతో కలిసి భోజనము చేయరు; అది ఐగుప్తీ
యులకు హేయము. 33 జ్యేష్ఠుడు మొదలుకొని కనిష్ఠుని వరకు వారు అతని యెదుట తమ తమ యీడు చొప్పున కూర్చుండిరి గనుక
ఆ మనుష్యులు ఒకనివైపు ఒకడు చూచి ఆశ్చర్యపడిరి. 34 మరియు అతడు తనయెదుటనుండి వారికి వంతులెత్తి పంపెను. బెన్యామీను
వంతు వారందరి వంతులకంటె అయిదంతలు గొప్పది. వారు విందు ఆరగించి అతనితో కలిసి సంతుష్టిగా త్రాగిరి.

***Joseph makes a feast for his brethren.*** 43:26 And when Joseph came home, they brought him the present which
*was* in their hand into the house, and bowed themselves to him to the earth. 43:27 And he asked them of *their* welfare, and said,
*Is* your father well, the old man of whom ye spake? *Is* he yet alive? 43:28 And they answered, Thy servant our father *is* in good
health, he *is* yet alive. And they bowed down their heads, and made obeisance. 43:29 And he lifted up his eyes, and saw his
brother Benjamin, his mother's son, and said, *Is* this your younger brother, of whom ye spake unto me? And he said, God be
gracious unto thee, my son. 43:30 And Joseph made haste; for his bowels did yearn upon his brother: and he sought *where* to
weep; and he entered into *his* chamber, and wept there. 43:31 And he washed his face, and went out, and refrained himself, and
said, Set on bread. 43:32 And they set on for him by himself, and for them by themselves, and for the Egyptians, which did eat
with him, by themselves: because the Egyptians might not eat bread with the Hebrews; for that *is* an abomination unto the
Egyptians. 43:33 And they sat before him, the firstborn according to his birthright, and the youngest according to his youth: and
the men marvelled one at another. 43:34 And he took *and sent* messes unto them from before him: but Benjamin's mess was five
times so much as any of theirs. And they drank, and were merry with him.